# స్థాయీ సంఘ సాధారణ సమావేశపు నోటీసు

విజయవాడ నగరపాలక సంస్థ స్థాయీ సంఘ సాధారణ సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకుగాను **ది.04-04-2015 శనివారము ఉదయం గం.11.00లకు** విజయవాడ నగరపాలక సంస్థ సభా హాలు నందు జరుగును. కావున, సభ్యులందరు హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము,
విజయవాడ, తేది: 31-03-2015.

సెక్రటరీ (FAC),
విజయవాడ నగరపాలక సంస్థ.

## ఎజెండా

1/1 - ది.20-03-2015 శుక్రవారము ఉదయం గం.10.30 ని.లకు జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములను ధృవపరచుట.

2/2 - డైరెక్టర్, సాంప్రదాయేతర ఇంధన వనరులు మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వము వారి లేఖ నెం: 3/5/2007/UICA(SE) తేది: 21-01-2009 నందు దేశంలో సోలార్ నగరములుగా అభివృద్ధి పరచుటకు గాను గుర్తించిన 60 నగరములలో విజయవాడ ఒకటిగా వున్నది. అందులో భాగంగా SR Corporate Consultancy Pvt.Ltd. ద్వారా విజయవాడ సోలార్ సిటీ మాస్టర్ ప్లాను రూ.256.50 కోట్లుకు తయారు చేసి మినిస్ట్రీ ఆఫ్ న్యూ అండ్ రెన్యూవబుల్ ఎనర్జీ, న్యూడిల్లీ వారికి సమర్పించినారు.

భవిష్యత్తులో సదరు మాస్టర్ ప్లాను అమలు పరుచుటకు, భవిష్యత్తు కార్యకలాపాలను నిర్వహించుటకు MNRE వారి guidelines ప్రకారం సోలార్ సెల్‌ను ఏర్పాటు చేయవలసియున్నది. దాని ప్రకారం 'సోలార్ సెల్' ను ఈ క్రింది కార్పోరేషన్ అధికారులతో కమీషనర్ గారి ఆదేశములు Rc. E3 -148888/08, తేది. 27-09-2011 ప్రకారం నియమించినారు.

1. శ్రీ టి. మోజెస్ కుమార్- అడిషనల్ కమీషనర్ (ప్రాజెక్ట్సు) ఇన్‌చార్జ్
2. శ్రీ టి. మోజెస్ కుమార్ - చీఫ్ ఇంజనీరు ఇన్‌చార్జ్
3. శ్రీ వి.వెంకటేశ్వరరావు - సూపరింటెండింగ్ ఇంజనీర్- 2
4. శ్రీ కె. సువర్ణ రాజు - సిటి ప్లానర్ ఇన్‌చార్జ్
5. శ్రీ వై.యస్.ఆర్.కె.వి.వి.వి.యల్.నరసింహారావు- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్- 5
6. శ్రీ జి.ఆర్.టి. ఓంప్రకాశ్ - ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్- 6
7. శ్రీ యమ్.వి.సూర్యనారాయణ - ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్- 7
8. శ్రీ జి.సత్యనారాయణ - ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, నెడ్‌క్యాప్
9. శ్రీ సిహెచ్.సాంబశివ ప్రసాద్ - డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఎలక్ట్రికల్)

దీనిలో భాగంగా ది.16-03-2015 న తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో నిర్వహించిన సౌరశక్తి అవగాహన సదస్సులో పాల్గొన్న అతిథులతో చర్చించిన పిదప కమిషనర్ గారు ఈ క్రింది పేర్కొన్న వారిని సభ్యులుగా చేర్చి సోలార్ సెల్ ను కొత్తగా ఏర్పాటుచేసి, విజయవాడ నగరమును సోలార్ నగరముగా అభివృద్ధి పరుచుటకు సహకరించవలసినదిగా నిర్ణయించినారు.

<u>సోలార్ సెల్ సభ్యులు</u>

1. శ్రీ జి.వీరపాండియ్యాన్ - కమీషనర్, నగరపాలక సంస్థ
2. ప్రొఫెసర్ కె.వి.రావు - వైస్ ఛాన్సలర్, ఆచార్య నాగార్జున యూనివర్సిటి
3. ప్రొఫెసర్ కె.ఆర్.యస్.సాంబశివరావు - రెక్టార్, ఆచార్య నాగార్జున యూనివర్సిటి
4. ప్రొఫెసర్ పి.సిద్దయ్య - ప్రిన్సిపాల్, ఆచార్య నాగార్జున యూనివర్సిటి
5. శ్రీ భువణాకరరావు - ప్రిన్సిపాల్, వి.ఆర్.సిద్దార్ధ కాలేజ్
6. శ్రీ కె. పాండురంగారావు - డీన్, వి.ఆర్.సిద్దార్ధ కాలేజ్
7. శ్రీటి. హరినారాయణ - డైరెక్టర్, జర్మీ, గుజరాత్
8. శ్రీ ఎమ్.ఎ.షూకూర్ - ఛీఫ్ ఇంజనీర్ ఇన్‌చార్జ్, నగరపాలక సంస్థ
9. శ్రీ పి.ఆదిశేషు - సూపరింటెండింగ్ ఇంజనీర్, నగరపాలక సంస్థ
10. శ్రీ మోహన్ క్రిష్ణ - సూపరింటెండింగ్ ఇంజనీర్, ఎ.పి.యస్.పి.డి.సి.యల్.
11. శ్రీ డి. శ్రీరామచంద్రమూర్తి - ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్-4
12. శ్రీ కె. శ్రీనివాస రావు - ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, నెడ్‌క్యాప్, విజయవాడ
13. శ్రీ యస్.చక్రపాణి - సిటి ప్లానర్, నగరపాలక సంస్థ

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ వారిని జర్మీ, గుజరాత్ వారి సహాయముతో విజయవాడను సోలార్ నగరముగా అభివృద్ధి పరుచుటకు గాను భవిష్యత్తు కార్యకలాపాలను నిర్వహించుటకు సలహాలు, సూచనలు ఉచితముగా ఇచ్చుటకుగాను కన్సల్టెంట్‌గా నియమించుటకు, నిర్ణయించి ఆచార్య నాగార్జున యూనివర్సిటీ వారికి లేఖ ద్వారా తెలియపరచడమైనది.

మరింత సమర్ధంగా నిధులు రాబట్టుటకు, మాస్టర్ ప్లానును అమలుపరుచుటకు పైన పేర్కొన్న సభ్యులతో సోలార్ సెల్ ను ఏర్పాటు చేయుటకు వ్రాసిన ప్రతిపాదనను స్థాయీ సంఘము వారి ఆమోదం కొరకు స్థాయీ సంఘము వారి ముందు ఉంచడమైనది.
(Rc. E3 -148888/08).

3/3 - విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో 48వ డివిజన్‌లోని **సత్యనారాయణపురం కర్మల భవనము బ్లాకు.3ను** మొదటిసారిగా సదరు కర్మల భవనమును స్వాధీనము చేసిన తేది నుండి ఒక సంవత్సర కాలము లీజుకిచ్చుటకుగాను ది.06-02-2014న గల టెండరు కం బహిరంగ వేలము నోటీసును ది.07-02-2014న సాక్షి దినపత్రిక, సిటి ఎడిషన్ నందు ప్రకటన యివ్వడమైనది. సదరు ప్రకటన ప్రకారము ది.21-02-2014న టెండరు-కం-బహిరంగ వేలమును నిర్వహించడమైనది. సదరు టెండరు-కం-బహిరంగ వేలములో హెచ్చు పాటదారుడైన శ్రీ **కె.వి.యస్.ఆర్. ఆంజనేయులు గారు** సంవత్సరమునకు అనగా ది: 5-3-2014 నుండి 4-3-2015 వరకు అద్దె అనగా రూ.79,000/-లు మరియు సర్వీసు టాక్సు 12.36% చొప్పున రూ.9,764/-లు మొత్తము చెల్లించు పద్ధతిపై స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.1693, తేది: 28-2-2014 ద్వారా ఆమోదించిన ప్రకారము సదరు లీజుదారుడు మొత్తము సొమ్మును చెల్లించియున్నారు.

ది.13-2-2015 గల తన అర్జీలో సదరు కర్మల భవనము యొక్క లీజు కాలము పొడిగించవలసినదిగా కోరినారు.

ఇందుపై, లీజు కాలము ది.4-3-2015తో పూర్తి అయినందున, మరియొక 3 సంవత్సరముల కాలము అనగా ది.05-03-2015 నుండి ది.04-03-2018 వరకు లీజు కాలము పొడిగించి, లీజు అద్దెను ప్రస్తుత అద్దెపై 33 1/3% పెంచి, సంవత్సరమునకు అద్దె రూ.1,05,331/-లు మరియు అమలులో వున్న సర్వీసు ట్యాక్స్‌తో కలిపి లీజుదారుడు లీజు మొత్తము చెల్లించు పద్ధతిపై మరియు సదరు కర్మల భవనమును రోజుకు ఒక ఫంక్షనుకు గరిష్టముగా రూ.200/-లు అద్దె వసూలు చేసుకొను నిబంధనపై, 3 సంవత్సరముల కాలమునకు అనగా ది.05-03-2015 నుండి ది.04-03-2018 వరకు లీజు కాలము

పొడిగింపు విషయములో తగు నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.N4-108591/2014).

4/4 - విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన **కర్మల భవనము, అయోధ్య నగర్‌ను** మొదటిసారిగా సదరు కర్మల భవనమును స్వాధీనము చేసిన తేది నుండి ఒక సంవత్సరకాలము లీజుకిచ్చుటకు గాను ది.06-02-2014న గల టెండరు-కం-బహిరంగ వేలము నోటీసును ది.07-02-2014న సాక్షి దినపత్రిక, సిటి ఎడిషన్ నందు ప్రకటన యివ్వడమైనది. సదరు ప్రకటన ప్రకారము ది.21-02-2014న టెండరు-కం-బహిరంగ వేలమును నిర్వహించడమైనది. సదరు టెండరు కం బహిరంగ వేలములో హెచ్చు పాటదారుడైన **శ్రీ వై.శ్రీనివాస రావు గారు** సంవత్సరమునకు అనగా ది:1-3-2014 నుండి ది.28-2-2015 వరకు అద్దె అనగా రూ.2,75,000/-లు మరియు సర్వీసు టాక్సు 12.36% చొప్పున రూ.33,990/-లు మొత్తము చెల్లించు పద్ధతిపై స్థాయీ సంఘము వారి తీర్మానను నెం.1689, తేది: 28-2-2014 ఆమోదించిన ప్రకారము లీజుదారుడు మొత్తము సొమ్ము చెల్లించియున్నారు.

ది.5-2-2015 తేదీ గల తన అర్జీలో సదరు కర్మల భవనము యొక్క లీజు కాలము పొడిగించవలసినదిగా కోరినారు.

ఇందుపై, లీజు కాలము ది.28-2-2015తో పూర్తి అయినందున అధికారుల ఆదేశముల ననుసరించి మరియొక సంవత్సర కాలము అనగా ది.01-03-2015 నుండి 28-2-2018 వరకు లీజు కాలము పొడిగించి లీజు అద్దెను ప్రస్తుత అద్దెపై 33 1/3% పెంచి రూ.3,66,658/-లు మరియు అమలులో ఉన్న సర్వీసు టాక్సుతో కలిపి సంవత్సరమునకు లీజుదారుడు లీజు మొత్తము చెల్లించవలసియున్నది.

కనుక, సదరు కర్మల భవనమును రోజుకు ఒక ఫంక్షనుకు గరిష్టముగా రూ.600/-లు అద్దె వసూలు చేసుకొను నిబంధనపై, 3 సంవత్సరముల కాలమునకు అనగా ది.01-03-2015 నుండి ది.28-02-2018 వరకు లీజుకిచ్చు విషయములో తగు నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.N4-108587/2014)

5/5 - విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-2, డివిజన్ నెం.42 పరిధిలోని గాంధినగర్‌లో గల **కందుకూరి కళ్యాణ మండపము**ను శ్రీ అల్లం పూర్ణచంద్రరావుగారికి ది.14-07-2014 నుండి ది.13-07-2017 వరకు లీజు పొడిగింపు చేయుటకు ప్రస్తుత అద్దెపై అనగా రూ.9,46,500లపై 33 1/3% చొప్పున పెంపుదల చేసి అనగా రూ.12,61,968/-లు సంవత్సరమునకు అద్దె విషయమును స్థాయీ సంఘము వారి ముందుంచుగా వారి తీర్మానము నెం.321, తేది.13-03-2015 ద్వారా '**పూర్తి సమాచారముతో తదుపరి సమావేశము నందు ఉంచవలసినదిగా వాయిదా వేయుటమైనది**' అని తీర్మానించినారు.

కావున, సదరు **కందుకూరి కళ్యాణమండపము**ను శ్రీ అల్లం పూర్ణచంద్రరావుగారికి ది.14-07-2008 నుండి ది.13-07-2011 వరకు స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.116, తేది.26-06-2008 ద్వారా రూ.7,03,000/-లు సంవత్సరమునకు అద్దె చెల్లించు పద్ధతిపై, మూడు సంవత్సరముల కాలమునకు లీజుకు కేటాయించడమైనది.

ది.13-07-2011తో లీజుకాలము పూర్తి అయినందున, మరియొక మూడు సంవత్సరములపాటు లీజుపొడిగించుటకు 33 1/3% చొప్పున పెంపుదల చేసి అనగా సంవత్సరమునకు అద్దె రూ.9,46,500/-లు చెల్లించు విషయమును స్థాయీ సంఘము వారి

ముందుంచుగా వారి తీర్మానము నెం.484, తేది.08-09-2011 ద్వారా **'బహిరంగ వేలము ద్వారా భర్తీ చేయుటకు నిర్ణయించుచూ ఆమోదించడమైనది'** అని తీర్మానించినారు.

ఇందుపై, సదరు లీజుదారుడు గౌరవ హైకోర్టు నందు W.P.No.26286/2011, dt.20-09-2011ను దాఖలు చేసినారు. అందుపై, సదరు గౌరవ హైకోర్టు వారు W.P.MP.No.32448/2011, dt.18-10-2011 ద్వారా ప్రస్తుత అద్దెపై 33 1/3% చొప్పున పెంపుదల చేసి, మూడు సంవత్సరములపాటు లీజుపొడిగించవలసినదిగా మధ్యంతర ఉత్తర్వులను జారీచేసినారు.

కావున, గౌరవ హైకోర్టు వారి ఆదేశములను పరిగణనలోకి తీసుకొని, అప్పటి కమీషనరు గారు ది.08-05-2013న లీజుదారునితో సమావేశమును ఏర్పాటుచేసి, ఆ సమావేశములో ప్రస్తుతమున్న లీజుమొత్తముపై అనగా రూ.7,03,000/-లపై 33 1/3% చొప్పున పెంపుదల చేసి, అనగా సంవత్సరమునకు అద్దె రూ.9,46,500లు చెల్లించు పద్ధతిపై మూడు సంవత్సరములపాటు అనగా ది.14-07-2011 నుండి ది.13-07-2014 వరకు లీజుదారునికి సదరు కళ్యాణమండపమును లీజును కొనసాగించుచూ ఆఫీసు వారు తీసుకున్న చర్యను క్రమబద్ధీకరించవలసినదిగా (Ratify) స్థాయీ సంఘము వారి ముందుంచుగా వారి తీర్మానము నెం.1555, తేది.23-01-2014 ద్వారా **'ఆమోదించడమైనది'** అని తీర్మానించినారు.

ఆతదుపరి ది.13-07-2014తో లీజుకాలము ముగిసినందున, అప్పటి కమీషనరు గారి ఆదేశముల ప్రకారము ప్రస్తుత అద్దెపై అనగా రూ.9,46,500/-లపై 11.11% పెంపుదల చేసి, రూ.10,51,656/-లు చొప్పున సంవత్సరమునకు అనగా ది.14-07-2014 నుండి ది.13-07-2015 వరకు లీజుపొడిగించడమైనది. సదరు విషయమును స్థాయీ సంఘము వారి ముందుంచుగా వారి తీర్మానము నెం.177, తేది.30-06-2014 ద్వారా **'ఆమోదించడమైనది'** అని తీర్మానించినారు.

కావున, పై తీర్మానము ప్రకారము సదరు విషయమును లీజుదారునికి ఆఫీసు వారి ఉత్తర్వుల నెం.Rc.N4-22184/2002, dt.15-07-2014 ద్వారా తెలియజేయడమైనది. ఇందుపై, సదరు లీజుదారుడు గౌరవ హైకోర్టు నందు W.P.No.33800/2014, dt.09-11-2014ను దాఖలు చేసినారు. అందుపై, సదరు గౌరవ హైకోర్టు వారు W.P.MP.No.42288/2014, dt.11-11-2014 ద్వారా **"ది.30-07-2014న లీజుదారుని ధరఖాస్తును పరిగణలోనికి తీసుకొని, ఈ మధ్యంతర ఉత్తర్వులను జారీ చేసిన 8 వారముల లోపు మరియొక 3 సంవత్సరములపాటు లీజుకాలమును పొడిగించవలసినదిగా ఆదేశించియున్నారు."**

సదరు లీజుదారుడు 2014-15 సంవత్సరమునకు చెల్లించవలసిన లీజుమొత్తములో రూ.6,47,000/-లు మరియు రూ.2,16,000/-లు కలిపి మొత్తము రూ.8,63,000/-లను ఆఫీసు వారికి చెల్లించినారు.

గౌరవ హైకోర్టు వారి మధ్యంతర ఉత్తర్వులను పరిగణనలోకి తీసుకొని, సదరు లీజుకాలము 12 సంవత్సరముల లోపు ఉన్నందున, మరియొక 3 సంవత్సరములపాటు అనగా ది.14-07-2014 నుండి ది.13-07-2017 వరకు (ది.14-07-2014 నుండి ది.13-07-2015 వరకు గల లీజుకాలముతో కలిపి) లీజు పొడిగించుటకు, ప్రస్తుతమున్న లీజు మొత్తముపై అనగా రూ.9,46,500/-లపై 33 1/3% చొప్పున పెంపుదల చేసి, సంవత్సరమునకు అద్దె రూ.12,61,968/-లు చెల్లించు పద్ధతిపై మరియు అమలులో ఉన్న సర్వీసు టాక్సు మరియు ఇతర ఛార్జీల చెల్లింపుపై మరియు సదరు కళ్యాణ మండపము నందు జరుగు కార్యక్రమమునకు రోజుకు గతములో వసూలు చేసిన అద్దెను వసూలు చేసుకొను విషయములలో తగు నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.ఎన్4-22184/2002)

6/6 - విజయవాడ నగరపాలక సంస్థ డివిజన్ నెం.27 పరిధిలో **భవానీపురం షాపింగ్ కాంప్లెక్సు** నందలి షాపు నెం.46రునకు లీజుదారుడైన శ్రీ బుద్దా భాస్కర రావు గారు ది.23-02-2015న సదరు షాపు అద్దె ఏప్రియల్-2015 నుండి రూ.1,332లుపై 33 1/3% పెంచి, అద్దె నిర్ణయించవలసినదిగా కోరుతూ ప్రజా ఫిర్యాదుల కమీటి నందు అర్జీ దాఖలు చేసియున్నారు, సదరు అర్జీపై G.O.No.535 ప్రకారము స్థాయీ సంఘము నందు ప్రవేశపెట్టవలసినదిగా ప్రజా ఫిర్యాదుల ప్రత్యేక కమీటి వారు తీర్మానము నెం.03/04 తేది.23-02-2015 ద్వారా ఆమోదించినారు.

ఇందుపై, విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన భవానీపురం షాపింగ్ కాంప్లెక్సు నందలి షాపు నెం.46రు గల షాపునకు ది.05-02-2003న నిర్వహించిన టెండరు కం బహిరంగ వేలము నందు హెచ్చుపాటదారుడైన శ్రీ బుద్దా భాస్కర రావునకు షాపు నెల అద్దె రూ.750లకు లీజుకాలము మూడు సంవత్సరములకు అనగా ది.18-06-2003 నుండి ది.17-06-2006 వరకు సదరు షాపును శ్రీ బుద్దా భాస్కర రావునకు కేటాయించడమైనది.

తదుపరి, భవానీపురం షాపింగ్ కాంప్లెక్సు నందలి 12 షాపులకు జూన్-2012 నుండి జూన్-2015 వరకు లీజు రెన్యువల్ చేయుటకు ప్రభుత్వము వారి ఉత్తర్వులు G.O.Rt.No.791 MA & UD Dept., dt.01-07-2002, స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.1165 తేది.08-02-2013 ననుసరించి షాపు అద్దెలను ప్రతి మూడు సంవత్సరములకు అద్దె పెంపుదల 33 1/3% గానీ, ఆయా ప్రాంతములలో అమలులో ఉన్న అద్దె విలువ ఏది ఎక్కువయితే దానిని పరిగణనలోనికి తీసుకొని అద్దె పెంపుదల చేయబడినది. ఆ ప్రకారము సదరు కాంప్లెక్సులోని 12 షాపుల అద్దెలను చదరపు అడుగునకు రూ.14.25పై. చొప్పున పెంపుదల చేసి, షాపు నెం.46రునకు నెలకు అద్దె రూ.1,332ల నుండి రూ.2,966లకు పెంచి, లీజుకాలము ది.18-06-2012 నుండి ది.17-06-2015 వరకు లీజు రెన్యువల్ చేసినారు. సదరు విషయమును Rc.N1-159548/2008 dt.15-03-2013 ఉత్తర్వుల ద్వారా సదరు 12 మంది లీజుదారులకు తెలియజేయడమైనది. ప్రస్తుతము సదరు షాపు నెం.46రు యొక్క లీజుకాలము ది.17-06-2015 వరకు అమలులో ఉన్నది.

ఇందుపై, G.O.Rt.No.791 MA & UD Dept., dt.01-07-2002 read with G.O.Rt.No.535 MA & UD Dept., dt.08-07-1998 నందు పేర్కొనబడిన అంశము "The lease period should not exceed 12 years and it can be renewed for 3 years at 33 1/3% excess over the lease amount for another 3 years at 33 1/3% excess over the lease amount" తదుపరి 12 సంవత్సరముల లీజు రెన్యువల్స్‌పై ప్రభుత్వము వారు నిబంధనలు సడలించి మార్గదర్శకాలను సూచించినారు.

భవానీపురం షాపింగ్ కాంప్లెక్సు నందలి షాపు నెం.46రునకు లీజుదారుడైన శ్రీ బుద్దా భాస్కర రావు గారు ఏప్రియల్-2015 నుండి షాపు అద్దె రూ.1,332/-లు (ది.17-06-2012 నాటి అద్దె) పై 33 1/3% రూ.1,776/-లకు అద్దె నిర్ణయించు విషయములో నిర్ణయము కొరకు ఆఫీసు వారి సూచన చదవడమైనది.

(Rc.N1-159548/2008)

7/7 - విజయవాడ నగరపాలక సంస్థ నందు మొత్తము 11 ఎలక్ట్రీషియన్ గ్రేడ్ -1 పోస్టులు కలవనియూ సదరు పోస్టులను ఎలక్ట్రీషియన్ గ్రేడ్ -2 క్యాడర్ వారికి ప్రమోషన్లు యిచ్చుట ద్వారా భర్తీ చేయవలసియున్నదని మరియు (1) శ్రీ S.రాజేశ్వరరావు, ఎలక్ట్రీషియన్ గ్రేడ్ - 1 ది.30-06-2012 న పదవీ విరమణ చేసిన కారణముగాను (2) శ్రీ E.పోతరాజు, ఎలక్ట్రీషియన్ గ్రేడ్ -1 ది.12-04-2013న మరణించిన కారణముగాను (3) శ్రీ Ch.S. నాగేశ్వరరావు, ఎలక్ట్రీషియన్ గ్రేడ్ -1 ది.30-06-2013న పదవీ విరమణ చేసిన కారణముగాను, (4) శ్రీ G. నాగేశ్వరరావు, ఎలక్ట్రీషియన్ గ్రేడ్ -1 ది.31-08-2013న పదవీ

విరమణ చేసిన కారణముగాను మరియు 5) శ్రీ D.రాజేంద్రప్రసాద్, ఎలక్ట్రీషియన్ గ్రేడ్ -1 ది.30-06-2014న పదవీ విరమణ చేసిన కారణముగాను మొత్తము 5 ఎలక్ట్రీషియన్ గ్రేడ్- 1 పోస్టులు ఖాళీ కలవని మరియు రాబోవు ప్యానల్ సంవత్సర కాలములో ప్రస్తుతము ఎలక్ట్రీషియన్ గ్రేడ్-1 గా పనిచేయుచున్న శ్రీ బి. సాంబశివరావుగారు ది.30-06-2015న పదవీ విరమణ చేయవలసియున్నందున మరియు ప్రస్తుతము ఖాళీగా ఉన్న 5 ఎలక్ట్రీషియన్ గ్రేడ్-1 పోస్టులు కూడా కలుపుకొని మొత్తము 6 ఖాళీలు వచ్చే అవకాశము ఉన్నదని తెలియచేయుచూ మొత్తము 10 మందితో కూడిన ఈ క్రింది ప్యానల్ ను సమర్పించడమైనది.

| వరుస నెం. | పేరు | పుట్టిన తేది | ఎలక్ట్రీషియన్ గ్రేడ్ - 2 క్యాడర్‌లో చేరిన తేది | సామాజిక వర్గము | విద్యార్హతలు |
|---|---|---|---|---|---|
| 1 | యస్.సాంబశివరావు | 20-02-1972 | 28-04-1993 | బి.సి.(ఎ). | 1) యస్.యస్.సి.<br>2) ఐ.టి.ఐ.ఎలక్ట్రీషియన్ ట్రేడ్ టెస్ట్<br>3) ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగు డిప్లొమా |
| 2 | కె.భద్రాచలం | 05-06-1962 | 05-05-1993 | బి.సి.(బి) | 1) యస్.యస్.సి.<br>2) ఐ.టి.ఐ.ఎలక్ట్రీషియన్ ట్రేడ్ టెస్ట్ |
| 3 | యం.వెంకటేశ్వరరావు | 01-05-1960 | 22-04-1998 | ఓ.సి. | 1) యస్.యస్.సి.<br>2) ఐ.టి.ఐ.వైర్‌మన్ ట్రేడ్ టెస్ట్<br>3) ఐ.టి.ఐ.ఎలక్ట్రీషియన్ ట్రేడ్ టెస్ట్<br>4) ఎ.డి.సి.ఎ. (లోటస్) కంప్యూటర్ ట్రైనింగ్ కోర్సు |
| 4 | యం.శ్రీనివాసన్ | 26-06-1965 | 22-04-1998 | ఓ.సి. | 1) యస్.యస్.సి.<br>2) ఐ.టి.ఐ.వైర్‌మన్ ట్రేడ్ టెస్ట్<br>3) ఐ.టి.ఐ.ఎలక్ట్రీషియన్ ట్రేడ్ టెస్ట్<br>4) ఎలక్ట్రికల్ సూపర్‌వైజర్ కోర్సు |
| 5 | యం. రామలింగేశ్వరరావు | 01-02-1962 | 22-04-1998 | బి.సి.(బి) | 1) యస్.యస్.సి.<br>2) ఐ.టి.ఐ వైర్‌మన్ ట్రేడ్ టెస్ట్<br>3) ఐ.టి.ఐ. ఎలక్ట్రీషియన్ ట్రేడ్ టెస్ట్<br>4) ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగు డిప్లొమా |
| 6. | వి.సి.హెచ్. సత్యనారాయణ రాజు | 10-06-1970 | 12-06-2000 | బి.సి.(డి) | 1) యస్.యస్.సి.<br>2) ఐ.టి.ఐ వైర్‌మన్ ట్రేడ్ టెస్ట్<br>3) ఐ.టి.ఐ. ఎలక్ట్రీషియన్ ట్రేడ్ టెస్ట్<br>4) ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగు డిప్లొమా |
| 7. | యం.సూర్యనారాయణ | 01-05-1965 | 12-06-2000 | బి.సి.(బి) | 1) యస్.యస్.సి.<br>2) ఐ.టి.ఐ.ఎలక్ట్రీషియన్ ట్రేడ్ టెస్ట్ |
| 8 | యం.విశ్వేశ్వరరావు | 14-01-1973 | 16-10-2002 | బి.సి.(డి) | 1) యస్.యస్.సి.<br>2) ఐ.టి.ఐ వైర్‌మన్ ట్రేడ్ టెస్ట్<br>3) ఐ.టి.ఐ.ఎలక్ట్రీషియన్ ట్రేడ్ టెస్ట్ |
| 9. | షేక్.లాల్ మహమ్మద్ | 10-06-1967 | 09-05-2006 | బి.సి.(బి) | 1) యస్.యస్.సి.<br>2) ఐ.టి.ఐ వైర్‌మన్ ట్రేడ్ టెస్ట్<br>3) ఐ.టి.ఐ.ఎలక్ట్రీషియన్ ట్రేడ్ టెస్ట్ |
| 10. | బెల్లపు శ్రీరామ్ | 07-08-1984 | 22-05-2006 | ఓ.సి. | 1) యస్.యస్.సి.<br>2) ఐ.టి.ఐ.ఎలక్ట్రీషియన్ ట్రేడ్ టెస్ట్ |

ప్రభుత్వ నిబంధనల ప్రకారము ప్రమోషన్లలో ఆయా క్యాడర్లలో SC, ST అభ్యర్థుల ప్రాతినిధ్యము వరుసగా 15% మరియు 6% లకు తగ్గకుండా నిర్వహించవలసియున్నదని మరియు ఆ విధముగా మంజూరు చేయబడిన 11 ఎలక్ట్రీషియన్ గ్రేడ్ -1 పోస్టులకుగాను 2 పోస్టులకు SC సామాజికవర్గ అభ్యర్థులు మరియు ఒక పోస్టునకు ST సామాజిక వర్గ అభ్యర్థి ఉండవలసియున్నదని, ప్రస్తుతము SC అభ్యర్థి ఒకరు ST అభ్యర్థి ఒకరు ఉన్నందున SC క్యాటగిరి నందు మరియొక పోస్టును భర్తీ చేయవలసియున్నదనియూ కానీ ఫీడర్ క్యాటగిరీలో SC క్యాటగిరికి చెందిన అభ్యర్థులు లేనందున ప్రభుత్వము వారు జి.ఓ.యం.యస్. నెం.2, సోషల్ వెల్ఫేర్ (SW.ROR1) డిపార్టుమెంటు, తేది.09-01-2004 నందు జారీ చేసిన ఉత్తర్వుల ననుసరించి సదరు పోస్టును సీనియారిటీ మరియు అర్హాత ప్రకారము భర్తీ చేయవచ్చునని సూచించుచూ పై పేర్కొనిన 10 మందితో కూడిన జాబితాలోని ఎలక్ట్రీషియన్ గ్రేడ్-2 ప్యానల్‌ను ఆమోదము కొరకు మరియు ఎలక్ట్రీషియన్ గ్రేడ్ -1 క్యాడరు నందు గల సదరు ఖాళీలను సీనియారిటీ ప్రకారము పై పట్టికలో 1 నుండి 5 వరకు తెలిపిన అభ్యర్థులతో ప్రమోషను ద్వారా భర్తీ చేయుటకు అనుమతి కోరుచున్న ఆఫీసు వారి సూచన చదవడమైనది. (Rc.C5-13297/2001)

8/8 - సూచిక: స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.306, తేది: 13-03-2015.

పై సూచికలోని తీర్మానము నందు "గతంలో చెల్లించిన జీత భత్యములు వివరములతో తదుపరి సమావేశము నందు వుంచవలసినదిగా తీర్మానించియున్నారు".

ఇందుకొరకు ఆంధ్రప్రదేశ్ వారి నుండి రిలీజైన ఫండ్సు రూ.40.00 లక్షల నుండి రూ.10,83,855/-లు (16-07-2013 నుండి 20-09-02014 కాలమునకు) కంప్యూటరు ప్రోగ్రామర్లకు మరియు కమీషనర్ గారి ఉత్తర్వుల ననుసరించి UCD సెక్షనులో పనిచేయుచున్న స్పెషలిస్టుల జీతముల నిమిత్తము 2008/2010, 2010-2011 మరియు 2011-2012 సంవత్సరములకు SJSRY ఫండ్సు మరియు నగరపాలక సంస్థ జనరల్ ఫండ్సు నుండి చెల్లించిన రూ.11,71,500/-లను ఇదే ఫండ్సు నుండి reimburse చేసుకొనుట జరిగినది. మరియు ఇంకనూ కంప్యూటరు ప్రోగార్లకు ది.21-09-2014 నుండి 20-03-2015 వరకు రూ.1,79,371/-లను చెల్లించవలసియున్నది. పై చెల్లింపులు మొత్తము వెరశి రూ.23,14,726/-లు ఖర్చు అయినది. ప్రస్తుతము 1 డాట్‌నెట్‌లో ప్రోగ్రామరు హౌసింగ్ సెల్ నందు పనిచేయుచున్నారు.

కావున, JNNURM హౌసింగ్ సెల్ నందు ప్రస్తుతము పనిచేయుచున్న "డాట్‌నెట్ ప్రోగ్రామరు" యొక్క సర్వీసు ఒక సంవత్సర కాలమునకు పొడిగించుచూ, 10% జీతమును పెంచు ప్రాతిపదికన అందుకు అగు వ్యయము 25% నగరపాలక సంస్థ నిధుల నుండి మరియు 75% ప్రభుత్వము వారు విడుదల చేసిన నిధుల నుండి పై సూచించిన విధముగా చెల్లించుటకు మరియు స్థాయీ సంఘము వారి ఆమోదము పొందిన తదుపరి అమలులోనికి వచ్చు విధముగా ఆఫీసు వారు చేయు సూచన చదవడమైనది. (Rc.U3-126589/13).

9/9 - విజయవాడ నగరపాలక సంస్థ నందు గల స్కూల్స్, పార్కులు, మునిసిపల్ కాంప్లెక్సులు, మునిసిపల్ ఆఫీసు బిల్డింగ్స్, హెల్తు సెంటర్స్, స్టేడియమ్స్, జె.ఎన్.ఎన్.యు.ఆర్.ఎమ్. హౌసింగ్ కాలనీ మొదలగు వాటి యందు ఎలక్ట్రికల్ మెయిన్‌టినెన్సు కొరకు మరియు వీధి దీపముల నిర్వహణ పనితీరును పరిశీలించుటకు 15 మంది కాంట్రాక్టు స్కిల్డ్ ఎలక్ట్రీషియన్సును అవుట్ సోర్సింగ్ విధానములో టెండర్లు పిలిచి వినియోగించుట జరుగుచున్నది. ప్రస్తుత టెండరు కాల పరిమితి ది.31-03-2015తో ముగియుచున్నందున వీరిని కొనసాగించుటకు ది.01-04-2015 నుండి 31-03-2016 వరకు అనగా ఒక సంవత్సర కాలమునకు టెండర్లు పిలుచుటకు అంచనాలు రూపొందించడమైనది. అంచనా విలువ రూ.29,80,000/-. ఈ మొత్తమును నగరపాలక సంస్థ సాధారణ బడ్జెట్ నుండి పొందుటకు స్థాయీ సంఘము వారి ఆమోదము కొరకు సమర్పించడమైనది.
(Rc. E3- 113051/15)

10/10- విజయవాడ నగరపాలక సంస్థ వెహికల్ డిపో మెకానిక్ సెక్షన్ నందు కాంట్రాక్టు పద్ధతిపై పనిచేయుచున్న మెకానిక్‌లు, హెల్పర్లు యొక్క కాల పరిమితి ది.31-03-2015వ తేదీనాటితో ముగియుచున్నది. కావున ప్రస్తుతము 100కు పైగా వాహనములు నడుచుచున్నవి. అందులో పారిశుద్ధ్య వాహనములు 24 గంటలు నడుచుచున్నవి. ఈ వాహనములు ఎక్కువగా చెత్త తరలించుట వలన వాటికి రోజువారి మరమ్మత్తులు మరియు ఫంక్చర్లు ఎక్కువగా జరుగుట వలన మరియు నగర పరిధిలో ఎక్కడైన, ఎప్పుడైన మరమ్మత్తులకు గురి అగుటవలన వాటికి మరమ్మత్తులు చేయుటకు, ఫంక్చర్లు వేయుటకు మెకానిక్స్, హెల్పర్లు కాంట్రాక్టు పద్ధతిపై 25 మందిని వినియోగించుట జరుగుచున్నది. కావున 25 మంది సిబ్బందికి మరొక సంవత్సర కాలముపాటు వినియోగించుకొనుటకు ది.01-04-2015వ తేదీ నుండి 31-03-2016వ తేదీ వరకు వేతనాలు చెల్లించుటకు అంచనాలను ఈ క్రింది విధముగా పొందుపరచబడినవి.

| క్రమ సంఖ్య | సిబ్బంది | ది.01-04-2015 నుండి ది.31-03-2016 వరకు | దినమునకు నిర్ణయించబడిన వేతనము | అంచనా మొత్తము రూపాయలు |
|---|---|---|---|---|
| 1. | మెకానిక్స్ | 18 మంది | 385.00 | 25,29,450.00 |
| 2. | హెల్పర్స్ | 7 మంది | 276.66 | 7,06,866.00 |
| | | | **మొత్తం** | **32,36,316.30** |
| | ఇ.యస్.ఐ. @ 4.75% | | | 1,53,725.02 |
| | ప్రావిడెంట్ ఫండ్ @ 13.61% | | | 4,40,462.65 |
| | | | మొత్తం | 38,30,503.97 |
| | | | **లేక మొత్తం రూ.** | **38,31,100.00** |

కావున పైన పేర్కొనబడిన విధముగా ది.01-04-2015 నుండి ది.31-03-2016 వరకు వెహికల్ డిపో మెకానిక్ సెక్షన్ నిర్వహణ కొరకు కాంట్రాక్టు వర్కర్ల వేతనాలు అంచనాలు తయారు చేయగా సుమారుగా రూ.38.31 లక్షలు వ్యయం అగును. సదరు సర్వీసుల నిర్వహణకు వ్యయము రూ.38.31 లక్షలు మంజూరు చేయుటకు మరియు టెండర్లు పిలుచుటకు స్థాయీ సంఘము వారి ఆమోదం కోరుచూ స్థాయీ సంఘం వారి ముందు వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.వి1-112163/15)

11/11- విజయవాడ నగరపాలక సంస్థ వెహికల్ డిపో నందు ప్రస్తుతము 23 మంది ఎయిర్ టెక్, జె.సి.బి. ప్రొక్లైయినర్, బాబ్‌క్యాట్ ఆపరేటర్లు మరియు హెల్పర్లు కాంట్రాక్టు పద్ధతిపై పనిచేయుచున్నారు. వీరి యొక్క కాల పరిమితి ది.31-03-2015వ తేదినాటితో ముగియుచున్నది. JCB BOBCOT లను 3 షిఫ్టులలో పనిచేయుటకు అదనముగా 9 మంది ఆపరేటర్లు (జె.సి.బి. ఆపరేటర్లు:6; బాబ్‌క్యాట్ ఆపరేటర్లు:3) అవసరం అగుచున్నందు వలన 32 మంది సిబ్బందికి (పాత వారు: 23 మంది, అదనంగా 9 మంది) మరొక సంవత్సరం కాలముపాటు వినియోగించుకొనుటకు అనగా ది.01-04-2015వ తేదీ నుండి 31-03-2016వ తేదీ వరకు వేతనాలు చెల్లించుటకు అంచనాలను ఈ క్రింది విధముగా పొందుపరచబడినవి.

| క్రమ సంఖ్య | సిబ్బంది | ది.01-04-2015 నుండి ది.31-03-2016 వరకు | దినమునకు నిర్ణయించబడిన వేతనము | అంచనా మొత్తము రూపాయలు |
|---|---|---|---|---|
| 1. | ఆపరేటర్స్ | 24 మంది | 385.00 | 33,72,600.00 |
| 2. | హెల్పర్స్ | 8 మంది | 276.66 | 8,07,847.20 |
| | | | **మొత్తం** | **41,80,447.20** |
| | ఇ.యస్.ఐ. @ 4.75% | | | 1,98,571.24 |
| | ప్రావిడెంట్ ఫండ్ @ 13.61% | | | 5,68,958.86 |
| | | | **మొత్తం** | **49,47,977.31** |
| | | | **లేక మొత్తం రూ.** | **49,48,000.00** |

కావున పైన పేర్కొనబడిన విధముగా ది.01-04-2015 నుండి ది.31-03-2016 వరకు వెహికల్ డిపోలో వున్న హెవీ వెహికల్స్ ఆపరేటర్స్ మరియు హెల్పర్స్ నిర్వహణ కొరకు కాంట్రాక్టు వర్కర్ల వేతనాలు అంచనాలు తయారు చేయగా సుమారుగా రూ.49.48 లక్షలు వ్యయం అగును. సదరు సర్వీసుల నిర్వహణకు వ్యయము రూ.49.48 లక్షలు మంజూరు చేయుటకు మరియు టెండర్లు పిలుచుటకు స్థాయీ సంఘము వారి ఆమోదం కోరుచూ స్థాయీ సంఘం వారి ముందు వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.వి1-112164/15)

12/12 - సర్కిల్-2 పరిధిలో ఎ.ఇ.-3 (Ele) డ్రనేజి పంపింగ్ స్టేషన్‌లు, B.R.T.S, Fire Prevention Wing, సివిల్ వర్క్ ఇన్స్పెక్టర్ సర్వీసుల నిర్వహణ కొరకు స్థాయి సంఘము వారు మంజూరు చేసిన కాలము 31.03.2015 తో ముగిసినది కనుక అధికారుల సూచన మేరకు ఏప్రియల్ 2015 నుండి మార్చి 2016 వరకు అంచనా తయారుచేసి ఆమోదము కోరుచూ స్థాయీ సంఘము వారి ముందు ఉంచడమైనది.

సర్కిల్-2 పరిధిలో క్రొత్తగా అనేక మంచినీటి రిజర్వాయర్లు పైపు లైన్లు, భూగర్భ మురుగునీటి పారుదల, పైపులైన్లు మరియు డ్రైనేజి పంపింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయడమైనది. ఈ రిజర్వాయర్ల నందు గల బూస్టర్లు మరియు డ్రైనేజి పంపింగ్ స్టేషన్లు నిర్వహణ కొరకు సిబ్బంది కావలసియున్నది. కావున సర్కిల్-2 పరిధిలోని డ్రైనేజి పంపింగ్ స్టేషన్లు, సివిల్ వర్కు ఇన్స్పెక్టరు మరియు ఫైర్ సెక్షన్ నిర్వహణ కొరకు ఈ క్రింది విధముగా కాంట్రాక్ట్ వర్కర్ల సేవలు అవసరమై ఉన్నది.

| క్రమ సంఖ్య | పని వివరము | కాంట్రాక్ట్ లేబర్ సంఖ్య | రోజులు | రేటు | సంవత్సరమునకు మొత్తము |
|---|---|---|---|---|---|
| 1 | డిప్లొమా | 1 | 365 | 550.00 | 200750.00 |
| 2 | స్కిల్డ్ | 6 | 365 | 385.00 | 843150.00 |
| 3 | అన్ స్కిల్డ్ | 24 | 365 | 319.23 | 2796454.80 |
| **మొత్తము** | | **31** | | | **3840354.80** |
| ఇ.యస్.ఐ. నిమిత్తము @ 4.75% | | | | | 182416.85 |
| ఇ.పి.ఎఫ్. నిమిత్తము @ 13.61% | | | | | 522672.29 |
| లేబర్ సెస్ @ 1% | | | | | 38403.55 |
| **మొత్తము** | | | | | **4583847.49** |

12 నెలలకు కావలసిన మొత్తము రూ.45,83,847.49 = రూ.45.84 లక్షలు.

సర్కిల్ - 2 పరిధిలో ఎ.ఇ.-3 (Ele) డ్రైనేజి పంపింగ్ స్టేషన్లు నిర్వహణ కొరకు 24 నెం.ల మజ్దూర్లు మరియు 6 నెం. స్కిల్డ్, మరియు 1 నెం. డిప్లొమా కాంట్రాక్టు వర్కర్ల సేవలు వినియోగించుటకు గాను వారి వేతనములు ఏప్రియల్ 2015 నుండి మార్చి 2016 వరకు 12 నెలలకు సుమారు రూ.45.84 లక్షలు వ్యయము అగును. సదరు సర్వీసులు నిర్వహణకు అగు వ్యయము రూ.45.84 లక్షలు మంజూరు చేయుటకు మరియు కార్మికులకు నిర్ణయించబడిన కనీస వేతనం అమలు చేయునట్లు ఆమోదము కోరుచూ స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.వి.ఇ11-101181/2015)

13/13 - సర్కిల్-2 పరిధిలో ఎ.ఇ.-3 భూగర్భ మురుగు నీటి పారుదల సర్వీసుల, నిర్వహణ కొరకు స్థాయి సంఘము వారు మంజూరు చేసిన కాలము 31.03.2015 తో ముగిసినది. కనుక అధికారుల సూచన మేరకు ఏప్రియల్ 2015 నుండి మార్చి 2016 వరకు అంచనా తయారుచేసి ఆమోదము కోరుచూ స్థాయీ సంఘము వారి ముందు ఉంచడమైనది.

సర్కిల్-2 పరిధిలో క్రొత్తగా అనేక భూగర్భ మురుగునీటి పారుదల ఏర్పాటు చేయడమైనది రిపేరు చేయుటకు సిబ్బంది కావలసియున్నది. కావున సర్కిల్-2 పరిధిలోని భూగర్భ మురుగునీటి

పారుదల నిర్వహణ కొరకు ఈక్రింది విధముగా కాంట్రాక్ట్ వర్కర్ల సేవలు అవసరమై ఉన్నది.

| క్రమ సంఖ్య | పని వివరము | కాంట్రాక్ట్ లేబర్ సంఖ్య | రోజులు | రేటు | సంవత్సరమునకు మొత్తము |
|---|---|---|---|---|---|
| 1 | అన్ స్కిల్డ్ | 25 | 365 | 319.23 | 2912973.75 |
| **మొత్తము** | | **25** | | | **2912973.75** |
| ఇ.యస్.ఐ. నిమిత్తము @ 4.75% | | | | | 138366.25 |
| ఇ.పి.ఎఫ్. నిమిత్తము @ 13.61% | | | | | 396455.73 |
| లేబర్ సెస్ @ 1% | | | | | 29129.74 |
| **మొత్తము** | | | | | **3476925.47** |

12 నెలలకు కావలసిన మొత్తము రూ.34,76,925.47 రూ. 34.77 లక్షలు.

సర్కిల్-2 పరిధిలో ఎ.ఇ.-3 భూగర్భమురుగునీటి పారుదల, నిర్వహణ కొరకు 25 నెం.ల మజ్దూరు, కాంట్రాక్టు వర్కర్ల సేవలు వినియోగించుటకు గాను వారి వేతనములు ఏప్రియల్ 2015 నుండి మార్చి 2016 వరకు 12 నెలలకు సుమారు రూ.34.77 లక్షలు వ్యయము అగును. సదరు సర్వీసులు నిర్వహణకు అగు వ్యయము రూ.34.77లక్షలు మంజూరు చేయుటకు మరియు కార్మికులకు నిర్ణయించబడిన కనీస వేతనం అమలు చేయునట్లు ఆమోదము కోరుచూ స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్.సి.ఇ11-113826/2015)

14/14 - సర్కిల్-2 పరిధిలో ఎ.ఇ.-3 నీటిసరఫరా, సర్వీసుల, నిర్వహణ కొరకు స్థాయి సంఘము వారు మంజూరు చేసిన కాలము 31.03.2015 తో ముగిసినది. కనుక అధికారుల సూచన మేరకు ఏప్రియల్ 2015 నుండి మార్చి 2016 వరకు అంచనా తయారుచేసి ఆమోదము కోరుచూ స్థాయీ సంఘము వారి ముందు ఉంచడమైనది.

సర్కిల్-2 పరిధిలో క్రొత్తగా అనేక మంచినీటి రిజర్వాయర్లు పైపు లైన్లు ఏర్పాటు చేయడమైనది. ఈ రిజర్వాయర్ల నందు 3 షిఫ్టులలో సిబ్బందిని నియమించుటకు మరియు పైపులు రిపేరు చేయుటకు సిబ్బంది కావలసియున్నది. కావున సర్కిల్-2 పరిధిలోని మంచినీటి సరఫరా నిర్వహణ కొరకు ఈక్రింది విధముగా కాంట్రాక్ట్ వర్కర్ల సేవలు అవసరమై ఉన్నది.

| క్రమ సంఖ్య | పని వివరము | కాంట్రాక్ట్ లేబర్ సంఖ్య | రోజులు | రేటు | సంవత్సరమునకు మొత్తము |
|---|---|---|---|---|---|
| 1 | స్కిల్డ్ | 2 | 365 | 385.00 | 281050.00 |
| 2 | అన్ స్కిల్డ్ | 32 | 365 | 319.23 | 3728606.40 |
| **మొత్తము** | | **34** | | | **4009656.40** |
| ఇ.యస్.ఐ. నిమిత్తము @ 4.75% | | | | | 190458.68 |
| ఇ.పి.ఎఫ్. నిమిత్తము @ 13.61% | | | | | 545714.24 |
| లేబర్ సెస్ @ 1% | | | | | 40096.56 |
| **మొత్తము** | | | | | **4785925.88** |

12 నెలలకు కావలసిన మొత్తము రూ.47,85,925.88 రూ.47.86 లక్షలు.

సర్కిల్ - 2 పరిధిలో ఎ.ఇ.-3 నీటి సరఫరా నిర్వహణ కొరకు 32 నెం.ల మజ్దూర్లు, 2 నెం. స్కిల్డ్, కాంట్రాక్టు వర్కర్ల సేవలు వినియోగించుటకు గాను వారి వేతనములు ఏప్రియల్ 2015 నుండి మార్చి 2016 వరకు 12 నెలలకు సుమారు రూ.47.86 లక్షలు వ్యయము అగును. సదరు సర్వీసులు నిర్వహణకు అగు వ్యయము రూ.47.86 లక్షలు మంజూరు చేయుటకు మరియు కార్మికులకు నిర్ణయించబడిన కనీస వేతనం అమలు చేయునట్లు ఆమోదము కోరుచూ స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్.సి.ఇ11-101178/2015)

15/15 - సర్కిల్-2 పరిధిలో ఎ.ఇ.-4 భూగర్భ మురుగు నీటి పారుదల సర్వీసుల, నీటిసరఫరా, నిర్వహణ కొరకు స్థాయి సంఘము వారు మంజూరు చేసిన కాలము 31.03.2015 తో ముగిసినది. కనుక అధికారుల సూచన మేరకు ఏప్రియల్ 2015 నుండి మార్చి 2016 వరకు అంచనా తయారుచేసి ఆమోదము కోరుచూ స్థాయీ సంఘము వారి ముందు ఉంచడమైనది.

సర్కిల్-2 పరిధిలో క్రొత్తగా భూగర్భ మురుగునీటి పారుదల, పైపు లైన్లు ఏర్పాటు చేయడమైనది. అనేక మంచినీటి రిజర్వాయర్లు పైపులైన్లు, ఈ రిజర్వాయర్ల నందు 3 షిఫ్టులలో సిబ్బందిని నియమించుటకు మరియు పైపులు రిపేరు చేయుటకు సిబ్బంది కావలసియున్నది. కావున సర్కిల్-2 పరిధిలోని భూగర్భ మురుగునీటి పారుదల మరియు మంచినీటి సరఫరా నిర్వహణ కొరకుఈక్రింది విధముగా కాంట్రాక్ట్ వర్కర్ల సేవలు అవసరమై ఉన్నది.

| క్రమ సంఖ్య | పని వివరము | కాంట్రాక్ట్ లేబర్ సంఖ్య | రోజులు | రేటు | సంవత్సరమునకు మొత్తము |
|---|---|---|---|---|---|
| 1 | అన్ స్కిల్డ్ | 36 | 364 | 319.23 | 4183189.92 |
| | **మొత్తము** | **36** | | | **4183189.92** |
| | ఇ.యస్.ఐ. నిమిత్తము @ 4.75% | | | | 198701.52 |
| | ఇ.పి.ఎఫ్. నిమిత్తము @ 13.61% | | | | 569332.15 |
| | లేబర్ సెస్ @ 1% | | | | 41831.90 |
| | **మొత్తము** | | | | **4993055.49** |

12 నెలలకు కావలసిన మొత్తము రూ.49,93,055.49 = రూ.49.93 లక్షలు.

సర్కిల్ - 2 పరిధిలో ఎ.ఇ.-4 భూగర్భ మురుగునీటి పారుదల, నీటి సరఫరా, నిర్వహణ కొరకు 36 నెం.ల మజ్దూర్లు, కాంట్రాక్టు వర్కర్ల సేవలు వినియోగించుటకు గాను వారి వేతనములు ఏప్రియల్ 2015 నుండి మార్చి 2016 వరకు 12 నెలలకు సుమారు రూ.49.93 లక్షలు వ్యయము అగును. సదరు సర్వీసులు నిర్వహణకు అగు వ్యయము రూ.49.93 లక్షలు మంజూరు చేయుటకు మరియు కార్మికులకు నిర్ణయించబడిన కనీస వేతనం అమలు చేయునట్లు ఆమోదము కోరుచూ స్థాయీసంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(ఆర్.సి.ఇ11-113827/2015)

16/16- సర్కిల్-2 పరిధిలో ఎ.ఇ.-4 నీటి సరఫరా, నిర్వహణ కొరకు స్థాయి సంఘము వారు మంజూరు చేసిన కాలము 31.03.2015 తో ముగిసినది. కనుక అధికారుల సూచన మేరకు ఏప్రియల్ 2015 నుండి మార్చి 2016 వరకు అంచనా తయారుచేసి ఆమోదము కోరుచూ స్థాయీ సంఘము వారి ముందు ఉంచడమైనది.

సర్కిల్-2 పరిధిలో క్రొత్తగా అనేక మంచినీటి రిజర్వాయర్లు పైపు లైన్లు ఏర్పాటు చేయడమైనది. ఈ రిజర్వాయర్ల నందు 3 షిఫ్టులలో సిబ్బందిని నియమించుటకు మరియు పైపులు రిపేరు చేయుటకు సిబ్బంది కావలసియున్నది. కావున సర్కిల్-2 పరిధిలోని మంచినీటి సరఫరా నిర్వహణ కొరకు ఈ క్రింది విధముగా కాంట్రాక్ట్ వర్కర్ల సేవలు అవసరమై ఉన్నది.

| క్రమ సంఖ్య | పని వివరము | కాంట్రాక్ట్ లేబర్ సంఖ్య | రోజులు | రేటు | సంవత్సరమునకు మొత్తము |
|---|---|---|---|---|---|
| 1 | స్కిల్డ్ | 1 | 365 | 385.00 | 140525.00 |
| 2 | అన్ స్కిల్డ్ | 34 | 365 | 319.23 | 3961644.30 |
| | **మొత్తము** | **35** | | | **4102169.30** |
| | ఇ.యస్.ఐ. నిమిత్తము @ 4.75% | | | | 194853.04 |
| | ఇ.పి.ఎఫ్. నిమిత్తము @ 13.61% | | | | 558305.24 |
| | లేబర్ సెస్ @ 1% | | | | 41021.69 |
| | **మొత్తము** | | | | **4896349.28** |

12 నెలలకు కావలసిన మొత్తము రూ.48,96,349.28 = రూ. 48.96 లక్షలు.

సర్కిల్ - 2 పరిధిలో ఎ.ఇ.-4 నీటి సరఫరా నిర్వహణ కొరకు 34 నెం.ల మజ్దూర్ను, 1 నెం. స్కిల్డ్, కాంట్రాక్టు వర్కర్ల సేవలు వినియోగించుటకు గాను వారి వేతనములు ఏప్రియల్ 2015 నుండి మార్చి 2016 వరకు 12 నెలలకు సుమారు రూ.48.96 లక్షలు వ్యయము అగును. సదరు సర్వీసులు నిర్వహణకు అగు వ్యయము రూ.48.96 లక్షలు మంజూరు చేయుటకు మరియు కార్మికులకు నిర్ణయించబడిన కనీస వేతనం అమలు చేయునట్లు ఆమోదము కోరుచూ స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్.సి.ఇ11-101180/2015)

17/17- శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, 37వ డివిజన్ కార్పోరేటర్ గారు షేక్ రాజా సాహెబ్ హాస్పిటల్ నందు ప్రసూతి డాక్టర్ గారు (Gynocologist) లేక హాస్పటల్‌కు వచ్చే గర్భిణీ మహిళలు తీవ్రమైన యిబ్బందులు పడుతున్నారని మరియు కొత్తపేట ప్రాంతం నుండి సుమారు కొన్ని వేల మంది మహిళలు షేక్ రాజా సాహెబ్ హాస్పటల్‌ను వినియోగించుకొనుచున్నారనియు, Gynocologist లేక పేద మరియు మధ్య తరగతి కుటుంబములు ప్రైవేట్ హాస్పటల్స్ నందు డబ్బులు కట్టలేక పోవుచున్నారు. కావున ఒక్క Gynocologist ని నియమించవలసినదిగా కోరియున్నారు.

గతములో షేక్ రాజా సాహెబ్ హాస్పటల్ నందు పనిచేసిన డాక్టర్ అయిన శ్రీమతి వి.వి.రమ గారు వేరొక ప్రదేశమునకు బదిలీ అయినారు అనియు, ఆమె యొక్క స్థానంలో వేరొకరిని నియమించలేదు.

కావున ఒక ఉమెన్ Gynocologist వారిని షేక్ రాజా సాహెబ్ హాస్పటల్ నందు కాంట్రాక్ట్ పద్ధతిపై నియమించుటకు వారికి నెలకు రూ.50,000/-లు చెల్లింపు చేయుటకు స్థాయీ సంఘము వారి ఆమోదము కొరకు ఉంచటమైనది. దీనికి అగు ఖర్చు 2015-16 బడ్జెట్ రూ.50,00,000/-ల నుండి వాడుకొనవచ్చును.
(Rc.F1-109049/2010)

18/18- ప్రభుత్వ ఉత్తర్వులు జి.ఓ.ఆర్.టి. నెం.4271, ది.01-11-2008 ప్రకారము కాంట్రాక్టు సిబ్బంది సేవలు అవుట్ సోర్సింగ్ ఏజన్సీల ద్వారా పొందవలసి యున్నది, గతంలో కాంట్రాక్టు డ్రైవర్ల సేవలను టెండర్ల ద్వారా ఇంజనీరింగ్ విభాగం ద్వారా తీసుకోవడం జరుగుతుండేది. అయితే ప్రతి 4 నెలలకు ఒకసారి కాంట్రాక్టర్లు మారటము, సిబ్బందికి కాంట్రాక్టరు ఎవరో తెలియకపోవటము, సిబ్బందిని సరి అయిన సమయంలో కాంట్రాక్టరు సరఫరా చేయలేక పోవటము మరియు కాంట్రాక్టర్లు సిబ్బంది వేతనాలు సరి అయిన సమయంలో చెల్లించక పోవటము వలన చెత్త ఎత్తుట వంటి పనులకు అంతరాయము కలుగుచున్నది. మరియు G.O.Ms.No.30, తేది: 18-01-2000 నందు శానిటేషన్ పనులను పనివారలతో ఏర్పడిన సొసైటీలకు టెండరులలో పాల్గొనవలసిన అవసరం లేకుండా కేటాయించుటకు ఉత్తర్వులు యివ్వబడినవి. పై అంశమును స్థాయీ సంఘము వారి ముందుంచగా స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.718, తేది: 09-02-2012 నందు కాంట్రాక్ట్ డ్రైవర్లు మరియు క్లీనర్ల సేవలను G.O.Ms.No.30, తేది: 18-01-2000 ప్రకారము వినియోగించుటకు ఆమోదించబడినది.

నగరపాలక సంస్థ వెహికల్ డిపో నందు 55 మంది కాంట్రాక్టు డ్రైవర్లు, 46 మంది క్లీనర్ల యొక్క సేవలు ప్రస్తుతము ది విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్ వెహికల్ డిపో కాంట్రాక్టు డ్రైవర్సు & క్లీనర్సు వెల్ఫేర్ అసోసియేషన్ ద్వారా వినియోగించు కొనుట జరుగుచున్నది.

సదరు కాంట్రాక్టు సిబ్బంది సేవలను ది.26-03-2014, నెం.1712 గల స్థాయీ సంఘము తీర్మానము ప్రకారము ది.01-04-2014 నుండి ది.30-09-2014 వరకు పొడిగించబడినది. ఒక్కొక్క డ్రైవర్‌కు రూ.8000/-లు, క్లీనరుకు రూ.6700/-లు వేతనముగా నెలకు చెల్లించబడుతున్నది. అదికాక వారికి ESI / EPF కు అగు ఖర్చులు కూడా

విజయవాడ నగరపాలక సంస్థచే చెల్లించబడుచున్నవి. (పై పనికి 2014-15 బడ్జెట్ నందు రూ.1,50,00,000/-లకు ప్రొవిజన్ కలదు).

ప్రభుత్వ G.O.Rt.No.4271, ది.01-11-2008 ప్రకారము సదరు కాంట్రాక్ట్ డ్రైవర్లను మరియు క్లీనర్లను అవుట్ సోర్సింగ్ ఏజన్సీల ద్వారా టెండర్ల విధానము ద్వారా తీసుకొనుటకు ఆదేశములు యివ్వబడినవి.

ప్రస్తుతము వాహనములు నడుపుటకు కాంట్రాక్ట్ డ్రైవర్లు మరియు క్లీనర్ల సేవలు అవసరమైనందున వారి సేవలను ది.01-10-2014 నుండి ది.30-04-2015 వరకు లేదా టెండర్లు ఫైనలైజ్ అయ్యేంత వరకు పైన పేర్కొనబడిన రీతిలో వేతనములు, ESI / EPF చెల్లింపు పద్ధతిపై కొనసాగించుటకు మరియు ప్రభుత్వ G.O.Rt. No.4271 ప్రకారము కాంట్రాక్ట్ డ్రైవర్ల మరియు క్లీనర్ల సేవలను అవుట్ సోర్సింగ్ ఏజన్సీల ద్వారా టెండరు పద్ధతిపై వినియోగించుకొనుటకు స్థాయీ సంఘము వారి అనుమతి కోరటమైనది.
(Rc.F13-152909/2011).

19/19- విజయవాడ నగరపాలక సంస్థ ఉద్యానవన విభాగంలో పార్కులు, సెంట్రల్ డివైడర్స్ గ్రీన్ బెల్టులు మరియు ట్రాఫిక్ ఐలాండ్స్ నందు పచ్చదనం నిర్వహణ కొరకు 70 మంది పర్మినెంట్ వర్కర్లు మరియు 22 డ్వాక్వా / సి.యం.ఇ.వై. గ్రూపుల ద్వారా సుమారు 160 మంది వర్కర్లు విధులు నిర్వహించడం జరుగుచున్నది. సదరు వర్కర్లు వివిధ పార్కుల నందు పాదులు చేయుట కలుపు మొక్కలు పీకుట, 103 కంప్లయింట్లను పూర్తి చేయుట అవసరమైన చోట్ల కొమ్మలు తొలగించుట, క్రొత్త పార్కులను అభివృద్ధి చేయుట, నర్సరీలలో మొక్కలు పెంచుట, తోట పనులు చేయుట, ఊడ్చుట, ఆకుల చెత్త ఎత్తుట మొదలగు పనులు చేయుదురు.

ఉద్యానవన శాఖ నందు ఉన్న పర్మినెంట్ వర్కర్లు తక్కువగా ఉన్నందున పైన పేర్కొన్న పనులు నిర్వహించుటకుగాను 22 గ్రూపుల ద్వారా సుమారుగా 170 మంది వర్కర్లు పి.ఓ. (యు.సి.డి.) ద్వారా ఎస్.జె.ఎస్.ఆర్.వై., నిబంధనలకు అనుగుణముగా గతంలో కేటాయించబడినారు. వీరు కార్పోరేషన్ వారు పొందుపరచిన నియమ నిబంధనలకు లోబడి అంగీకార పత్రము సమర్పించి ఆయా పనులు నిర్వహించడం జరుగుచున్నది. సదరు గ్రూపుల కాల పరిమితి ముగిసినందున 31-3-2016 వరకు వారిని కొనసాగించుటకు అనుమతి కోరడమైనది.

